## శివశంకర్ స్వామికి నంది పురస్కారం



శివశంకర్ స్వామికి నంది పురస్కారం అందజేస్తున్న దృశ్యం

**ఝరాసంగం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమంలో వైదిక పాఠశాలలో ఆచార్యులుగా సేవలు అందిస్తున్న కుప్పానగర్ గ్రామానికి చెందిన శివశంకర్‌కు నంది పురస్కారం వరించింది. గురువారం హైద్రాబాద్‌లని శ్రీ త్రినయన సాంస్కృతిక కళా నిలయం సాంస్కృతిక సేవా సంస్థ వారు శ్రీ జగద్గురు శంకరా జయంతిని పురష్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ సేవలను అందిస్తున్న పూజారులకు పురష్కారాలు అందచేశారు. కార్యక్రమంలో భాగంగా శివకుమా ర్‌స్వామి సేవలను గుర్తించి కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, రాష్ట్ర బరేషన్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్, దేవాదాయ శాఖ ముఖ్య సలహాదారు మహంతయ్య స్వామిలు పురష్కారం అందచేశారు.

# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

## ఎడ్ల బండిని ఢీకొన్న బస్సు
### ఎద్దుకు గాయాలు



బస్సు ఢీకొనడంతో గాయపడిన ఎద్దు

**చౌటకూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులోని జాతీయ రహదారి 161పై సాయంత్రం ఎడ్ల బండిని ఆర్టీసి బస్సు ఢీకొంది. బాధితుడి కథనం ప్రకారం... గురువారం సాయంత్రం పనులు ముగించుకుని రమేష్ తన ఎడ్ల బండితో ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న సంగారెడ్డి వైపు వెళుతున్న దుబ్బాక డిపోకు చెందిన ఆర్టీసి బస్సు బండిని ఢీకొంది. ప్రమాదంలో ఎద్దు కాలుకు తీవ్రంగా గాయమయినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురైన ఎద్దు విలువ 1 లక్ష రూపాయల వరకు ఉంటుదని, ఎద్దు ఇక ముందు పనిచేసే అవకాశం లేదని రైతు రమేష్ విచారం వ్యక్తం చేశారు.



ఎర్రవల్లి ఫంక్షన్‌హాల్ వద్ద అరుణాచల్‌ప్రదేశ్ అధికారుల బృందం

## తెలంగాణ అభివృద్ధి భేష్
### -అరుణాచల్‌ప్రదేశ్ అధికారుల బృందం కితాబు

**మర్కుక్, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేసిందని అరుణాచల్‌ప్రదేశ్ అధికారుల బృందం అన్నారు. గురువారం మర్కుక్ మండల కేంద్రంతో పాటు ఎర్రవల్లి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను అధ్యయనం చేయడానికి అరుణాచల్‌ప్రదేశ్ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ అధికారులు, ప్రజాప్రతినిధుల బృందం పరిశీలించారు. ఆయా గ్రామాల్లో నరేగా నిధులతో చేపట్టిన నర్సరీ, ఆయిల్‌ఫామ్ సాగు, డంపింగ్ షెడ్, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, ప్లాంటేషన్, రైతు వేదికలను సందర్శించారు. ఎఫ్ఎఫ్‌సి నిధులతో చేపట్టిన సిసి రోడ్లు, మురికి కాలువలను, ప్రతి ఇంటిపై ఏర్పాటుచేసిన సోలార్ ప్యానల్స్, ఇంటింటికి ఇంకుడు గుంత, వ్యక్తిగత మరుగుదొడ్లపై వేసిన అందమైన పెయింటింగ్‌లను పరిశీలించారు. అనంతరం ఎర్రవల్లి సర్పంచ్‌తో వారు మాట్లాడుతూ గ్రామంలో జరిగిన అభివృద్ధిపై, జాతీయ స్థాయిలో అవార్డులు ఎలా పొందారు అనే విషయంపై అడిగి తెలుసుకున్నారు.

## దేవాదాయశాఖ అదనపు కమిషనర్ తనిఖీ



కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో తనిఖీ చేస్తున్న అదనపు కమిషనర్ జ్యోతి

**కొమురవెల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో గురువారం దేవాదాయశాఖ అదనపు కమిషనర్ కె.జ్యోతి తనిఖీలు నిర్వహించారు. అలయంలో ఖర్చులు,అదాయం, భక్తుల సౌకర్యాలు ప్రసాద విక్రయాలు, అర్జిత సేవ టికెట్ల విక్రయాలు, ఇన్‌కామ్ టాక్స్ చెల్లింపు, దాతల సహకరాలు వివిధ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం అమె స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యాలయం పర్యవేక్షకులు బాబుశంకర్‌చ, అలయ ఈవో బాలాజీ, చైర్మన్ బిక్షపతి, అలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

**స్వామి ఆలయానికి రెండు కూలర్లు అందజేత**

శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి సిద్దిపేటకు చెందిన మాంగళ్య క్లాత్ స్టోర్ యజమాన్యం భక్తుల సౌకర్యార్థం రెండు కూలర్లను బహుకరించారు. కార్యక్రమంలో చైర్మన్ బిక్షపతి, ఏఈవో శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీనివాస్‌శర్మ, అలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్ తదిరతులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులుగా రవీందర్



రవీందర్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

**రాంచంద్రాపురం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మండలంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎల్ రవీందర్‌ను పార్టీ శ్రేణులు ఎన్నుకున్నారు. గురువారం సాయంత్రం పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధ్యక్షులుగా రవీందర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవిని అప్పగించిన పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన రవీందర్‌ను పార్టీ శ్రేణులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు పావని రవీందర్, సరిత శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పి శ్యామ్‌రావు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ వాజిద్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

**పాపన్నపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ఏడుపాయల్లోని కన్వెన్షన్ సెంటర్ వెనుకాల గుట్టపై చెట్టుకు ఉరివేసుకుని ఉన్న స్థితిలో ఓ యువకుడి మృతదేహం లభ్యమయిన సంఘటన ఇది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... కొత్తపల్లికి చెందిన సాధు అంతయ్య, మంజుల దంపతుల కుమారుడు సాధు సాయికుమార్ (22) సాయి కుమార్ ఏడుపాయల కమాన్ వద్ద టెంట్ హౌజ్‌లో పని చేస్తూ కుంటుంబాన్ని పోషిస్తున్నాడన్నారు. రెండు మూడు రోజులకు ఒక మారు ఇంటికి వచ్చి వెల్లే సాయి కుమార్ గత ఉగాది పర్వదినం ముగిశాక కానరాకుండా పోయాడన్నారు. కుటుంబీలకు సాయికుమార్ కోసం వెతికినా ఫలితం లేకుండా లేకపోవడంతో పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశారన్నారు. గురువారం ఏడుపాయల్లో చెట్టుకు ఉరి వేసుకుని కుళ్లిన స్థితిలో మృతదేహాన్ని గుర్తించిన గ్రామస్థులు పాపన్నపేట పోలీసుకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరకుని మృతదేహాన్ని పరిశీలించగా సాయికుమార్ మృతదేహంగా గుర్తించామన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

# అసైన్డ్ భూముల్లో అక్రమ కట్టడాలు



అసైన్డ్ భూముల్లో వెలిసిన గదుల దృశ్యం



మెదక్-బొడ్మట్‌పల్లి ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణాలు

**1168 సర్వేలో పట్టణ వాసులకు విక్రయాలు**
**పెద్దల హస్తంతో కదులుతున్న ఫైల్‌లు**
**రశీదులు అందించాలని కార్యదర్శిపై ఒత్తిడి**

**పాపన్నపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ప్రభుత్వం గూడు లేని కడుపేద కుటుంబాలు, సంచార జీవులు అసైన్డ్ భూములలో గృహాలు నిర్మించుకుని దశాబ్దాల పాటు నివాసం ఉంటున్న కుటుంబాలకు శాశ్వత పరిష్కారం కల్పించాలన్న లక్ష్యంతో చేపట్టిన బిల్డింగ్ రెగ్యూలరైజేషన్ పథకం పక్కదారి పడుతోంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని పొడ్చెన్‌పల్లి గిరిజన తండా, శనాయిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని సర్వే నంబర్ 1168లో 280 ఎకరాల అసైన్‌మెంట్ భూమి మెదక్-బొడ్మట్‌పల్లి ప్రధాన రహదారి పక్కలో ఉంది. ప్రధాన రోడ్డు పక్కనే వందల ఎకరాల్లో అసైన్‌మెంట్ భూమి ఉండటంతో పెద్దల కన్ను పడటమే తరువాయిగా రాజు తలచుకుంటే కొరడాలకు కొదవా అన్నట్లుగా అసైన్డ్ భూమి క్రయవిక్రాయలు జరగడమే కాకుండా సదరు భూమిలో ప్లాట్లు సైతం వేసి నోటరీ రూపేణ స్థానికేతరులకు ఒక గుంట 5 నుంచి 8లక్షల రూపాయలకు వరకు అమ్ముకుంటూ దర్జాగా ప్రభుత్వ ధనాన్ని దోచుకుంటున్నారు. హైద్రాబాద్‌కు చెందిన కొంతరు రోడ్డు పక్కనే ప్లాట్ల అమ్ముతున్నారని తెలుసుకుని కొనుగోలు చేస్తూ రాత్రికి రాత్రే గదులను నిర్మించుకుంటున్నారు. అటుగుండా విధులు నిర్వహించేందుకు వచ్చే రెవిన్యూ అధికారులు కాని, తనఖీలు నిర్వహించే జిల్లా యంత్రాంగం కాని అక్రమ నిర్మాణాల వంక చూపుమరలకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు మండిపడుతున్నారు.

**క్రయ విక్రయాలకు నిషేధం ఉన్నా...**

అసైన్డ్ భూములను ప్రభుత్వ నిబంధల ప్రకారం క్రయ విక్రయాలు నిషేదం అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అమ్మకం, కొనుగోలు నిషేదం ఉన్నా ఇక్కడ మాత్రం కొనడం, అమ్మడం ఆరు పూవులు ఆరు కాయలుగా దందా కొనసాగుతోంది. నిరుపేదలకు, దేశ రక్షణకు పాటు పడిన రిటైర్డ్ అధికారులకు అసైన్డ్ భూములు కేటాయిస్తారు కాని ఇక్కడ నిబంధలకు నీళ్లొదిలి అక్రమ సంపాదనే ధ్యేయంగా పనులు కొనసాగుతున్నాయి.

**పలుకు బడి పెద్దలు.. భూ సెటిల్మెంట్ గద్దలు**

ప్రజా సేవ కోసం పాటు పడాల్సిన పలుకుడడి పెద్దలే భూ సెటిల్‌మెంట్ చేస్తూ ఇంటి నెంబర్లు కేటాయించి పన్నులు చెల్లించిన వారికి రశీదులు ఇవ్వాలని పంచాయితీ అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. రశీదుల అందించేందుకు వెనుకాడుతున్న అధికారులపై పెత్తందారులు నయానా భాయాన భయబ్రాంతులకు గురిచేస్తున్నట్లు తెలుస్తోంది.

**తలనొప్పిగా మారిన 58, 59 జీవో**

దశాబ్దాలుగా నివసాలు ఏర్పాటు చేసుకుని నివసిస్తున్న పేదలకు వారి పేరున క్రమబద్దీకరణ చేయాలన్న తలంపుతో అమలు చేస్తున్న 58, 59 జీవో రెవిన్యూ అధికారులకు తలనొప్పిగా మారింది. 2జూన్ 2020లోపు అసైన్డ్, ప్రభుత్వ భూములలో నివాసాలు ఉన్న వారికే క్రమబద్దీకరణ చేయాలని, మీ-సేవ ద్వార రశీదులు తీసుకుని ధరఖాస్తులను ఈ నెల 30వ తారీఖు లోపు చేయాని సూచించడంతో అడ్డదారిలో అనుమతులు పొందేందుకు కుటిల యత్నాలు చేయడమే కాకుండా పలుకుబడి గల పెద్ద ఆనయ కుల ద్వార అధికారులపై ఒత్తిడి చేయిస్తుండటంతో తమకు తలనొప్పిగా మారిందని అధికారులు విసుగుకొంటున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

**తహసీల్దార్ వివరణ**

అసైన్డ్ భూములో అక్రమ నిర్మాణాల విషయాన్ని ప్రభాత వార్త తహసీల్దార్ మహేందర్ దృష్టికి తీసుకు పోగా సర్వే నంబర్ 1168లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టినట్లు తమ దృష్టికి రావడంతో పనులను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందించినట్లు, అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# పట్టుదల,కృషికి ప్రతిరూపం భగీరథ మహర్షి

### జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి



మహర్షి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్, అధికారులు తదితరులు

**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** పట్టుదల, కృషితో ఏదైనా సాధించవచ్చన్న దానికి నిదర్శనం మహర్షి భగీరథుడని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ప్రతి వ్యక్తి చదువుతోనే వృద్ధిలోకి వస్తారని, విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. విద్య ప్రాముఖ్యతను గుర్తించి, తమ పిల్లలను బాగా చదివించి అభివృద్దిలోకి తీసుకురావాలని ఆయన కోరారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం సగరు కులస్తులకు రెండు కోట్ల రూపాయలతో ఆత్మ గౌరవ భవనం నిర్మిస్తుందని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో సగర సమాజానికి స్థలం కేటాయించి, భవన నిర్మాణం చేయాలని, స్వయం ఉపాధి రంగంలో వారికి కేటాయింపులు చేయాలని సగర కుల ప్రతినిధులు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఫిరంగి, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి, సూపరిండెంట్ వెంకట నరసమ్మ, రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా సగర సంఘం ప్రధాన కార్యదర్శి నర్వా అంజయ్య, కోశాధికారి వేముల వెంకటయ్య, ఉపాధ్యక్షులు దుంపల రామనారాయణ, సహాయ కార్యదర్శులు గోనె ప్రవీణ్‌కుమార్, కొవ్వూరి శ్రీనివాస్, సలహాదారులు శెట్టి వెంకటేశ్వరరావు, మండల శివకుమార్, ఈసీ సభ్యులు నర్వ పండరి, ఉప్పర సమాజ ప్రజలు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు**



భగీరథ మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అధికారులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ అధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భగీరథ మహర్షి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. పురాణా పురుషులలో గొప్పవాళ్లలో భగీరథ మహర్షి ముందు వరుసలో ఉంటారని తెలిపారు. అకాశం నుంచి గంగను భువిపైకి తెచ్చిన గొప్ప యోధుడని ఇలాంటి యోధుల పై ఎంత చెప్పిన తక్కువేనని తెలిపారు. నేటి తరం యువతి, యువకులు భగీరథ మహర్షి జీవిత చరిత్రను తెలుసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. గొప్పవాళ్లను స్మరించుకోవడం అందరి అదృష్టమన్నారు. బట్రాజ్ కుల సంఘం పెద్ద రాజేంద్రప్రసాద్ బట్టు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి మురళి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నల్ల పోచమ్మతల్లి జాతర ప్రారంభం



భక్తులచే పూజలు అందుకుంటున్న నల్లపోచమ్మ తల్లి, అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు



**మనూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** భక్తుల కొంగు బంగరంగా విరాజిల్లుతూ భక్తులచే నిత్యపూజలందుకుంటున్న మండలంలోని బోరంచ గ్రామంలో మంజీరా నది తీరలోని పోచమ్మ తల్లి ఆలయ ఏడు వారాల జాతర ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ప్రతి సంవత్సరం ఏడు వారాలు పాటు అమ్మవారి సన్నిదిలో జాతర ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా గురువారం ఉదయం ఆలయంలోని అమ్మవారికి ఆలయ అర్చకులు అభిషేకం నిర్వహించి రంగు రంగు పూలు, చీరలు, ఆభరణాలతో అందంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దైవదర్శనానికి అనుమతి కల్పించారు. ఆలయతో పాటు ఆలయ పరిసరాలను రంగు రంగు పూలతో అందంగా అలంకరించారు. అమ్మవారికి ఆలయ ఇఓ మోహన్‌రెడ్డి భక్తులతో కలిసి అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఏడువారాల జాతర ఉత్సవాలను ఘనంగా ప్రారంబించారు. ఆలయానికి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఇఓ మోహన్‌రెడ్డి వివరించారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మెడికల్ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. జాతర ఉత్సవాలను తిలకించేందుకు ఉమ్మడి మెదక్ జిల్లా భక్తులతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి అమ్మవారి సన్నిదికి చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ మొక్కుబడులు చెల్లించుకుంటూ ఉంటారు. ఆలయానికి చేరకున్న భక్తులకు ఆలయ అర్చకులు ఆశీర్వచాలను చేసి తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు శ్రీకాంత్‌స్వామి, నాగయ్యస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేకర్ తదితరులు పాల్గొన్నారు.

## వడగళ్ళతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### డీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ సూర్యచంద్రవర్మ



జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న డాక్టర్ సూర్యచంద్రవర్మ

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన వడగళ్ళ వానతో పంటలు, మామిడి, కూరగాయల తోటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి అదుకోవాలని డీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి పలు డిమాండ్లతో కూడి న వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. చేతికందని వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటలతో పాటు కూరగాయలు,మామిడి తోటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతులు తీ వ్ర అవేదనలో ఉన్నారని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలన్నారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను తక్షణమే అదుకోవాల్సిన బాధ్యత ప్రభుత వ్వంపై ఎంతైనా ఉం దన్నారు. రైతులను అదుకోవడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఉరుకోదన్నారు. అయన వెంట పార్టీ నా యకులు నాయిని నర్సింహ్మారెడ్డి, కలిమొద్దీన్, శ్రీనివాస్‌గౌడ్, సామాల సంతోష్ రమేష్, సందీప్, కుమార్, బాలరాజు, విన య్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఆంగ్ల సదస్సు ఏర్పాటు

**జహీరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** పట్టణంలో డిగ్రీ కళాశాలలో గురువారం మై ఫేవరేట్ ఇండియన్ ఇంగ్లీష్ రైటర్ పేరుతో ఒక రోజు జిల్లా స్థాయి ఆంగ్ల సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ అస్లామ్ ఫారూఖీ మాట్లాడుతూ ఉద్యోగాల కోసం విద్యార్థుల ఆంగ్ల పరిజ్ఞానానికి నేతి తరం ప్రాధాన్యం పెరిగిందన్నారు. ఆంగ్ల సదస్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆంగ్ల భయాన్ని ప్రతి విద్యార్థి వీడాలని పలువురు వక్తలు సూచించారు. నిపుణుల ఉపన్యాసాలు తరుచూ వింటూ ఉండాలని విద్యార్థులకు సూచించారు. కవిత్వాలను, గద్యాలను, ఆలోచనలను ఆంగ్లంలో వ్యక్తీకరించడానికి యత్నించాలని వివరించారు. సదస్సులో సంగారెడ్డి, సదాశివపేట, జోగిపేట, జహీరాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆచార్య డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు పవర్‌పాయింట్ ప్రెజంటేషన్‌తో తమ పత్రాలను సమర్పించారు. పరిశోదన పత్రాలు అందచేసిన విద్యార్థులందరికి ధృవపత్రాలు, మెమోంటోలు అందచేశారు. కార్యక్రమం సజావుగా ముగిసేలా తెలంగాణ స్కిల్స్ అండ్ డెవలప్‌మెంట్ అధికారి దేవి అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించారు.



విద్యార్థులకు పత్రాలు అందచేస్తున్న అధ్యాపకుల దృశ్యం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

**నంగునూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, అయిల్‌ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గట్లమల్యాల, ఖాతా, పాలమాకుల, అక్కనపల్లి, కొండంరాజుపల్లి, ఘనపూర్, నంగునూర్, బద్దిపడగ, సిద్దన్నపేట, దర్గపల్లి, జెపి తండాలలో ఐకెపి, పిఎసిఎస్‌ల ద్వారా ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, కామన్ గ్రేడ్‌కు రూ.2040 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్‌లు కోల రమేష్‌గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, నాయకులు కిష్టారెడ్డి, లింగంగౌడ్, బెదురు తిరుపతి, వేణు, పరమేశ్వర్, రవి, ఓజల్,సంతోష్, వెంకటేష్, రాములు, ఎపిఎం అంజనేయులు, సీసీలు శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోటలను పరిశీలించిన ఏడిఎ



చిన్నచింతకుంట లో మామిడి తోటలను పరిశీలించిన ఏడిఎ సురేఖ తో పాటు అధికారులు

**నర్సాపూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రెండు రోజులుగా కురిసిన ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలకు మామిడి తోటలకు, వరి పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. గురువారం నర్సాపూర్ వ్యవసాయ శాఖ ఏడిఎ సురేఖతో పాటు ఏడిహెచ్ నర్సయ్య, ఏఓ అనిల్ కుమార్, ఏఈఓ శిరీషా కలిసి నష్టపోయిన పంటలను, మామిడి తోటలను పరిశీలించారు. నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట, రెడ్డిపల్లి, కాజిపేట తదితర గ్రామాల్లో దెబ్బతిన్న వరిపంటలను, మామిడి తోటలను వారు సందర్శించి పరిశీలించారు. సుమారు 180 ఎకరాల్లో మామిడి తోటల్లో మామిడి కాయలు నేలరాలి పోయి మామిడి తోట యాజమానులకు తీవ్రంగా నష్టం కలిగింది.కాగా ఈ గ్రామాల్లో కొంత మేర వరి పంటలకు స్వల్పంగా నష్టం కలిగిందని వారు తెలిపారు.

## పంటలు నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దు : ఎంపిపి



వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంటను పరిశీలిస్తున్న నాయకులు

**కొండపాక, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** వడగండ్ల వర్షంతో పంటలు దెబ్బతిన్న రైతులు ఆధైర్య పడవద్దని ఎంపిపి ర్యాగళ్ల సుగుణ, ఈజిఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొల సద్గుణ, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ ర్యాగళ్ల దుర్గయ్య అన్నారు. గురువారం కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతుల పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మాత్‌పల్లి, మర్పడ్గ, అంకిరెడ్డిపల్లి గ్రామాల్లోని వర్షానికి రాలిపోయిన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షంతో వరి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదుకునేల చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంటల నష్టాన్ని సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందించేల కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాత్‌పల్లి సర్పంచ్ బచ్చలి మహిపాల్, ఎంపిటిసి పత్తి అంజనేయులు, ఎఈఓలు విష్ణు, రమ్య, నాయకులు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ పూల్లూరి యాదగిరి, ఆత్మ కమిటి డైరెక్టర్ పాల శంకర్, బొంతల శ్రీనివాస్‌రెడ్డి, కోరె చరణ్, కర్ణాకర్, లింగం తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా లకుడారంలో సహితం ఎఈఓతో కలిసి గ్రామ రైతు కో ఆర్డినేటర్ కాన్గుల కర్ణాకర్ పంటలను పరిశీలించారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది



నష్టపోయిన వరి పంటను పరిశీలిస్తున్న తహసీల్దార్, అధికారులు

**మిరుదొడ్డి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** వడగళ్ళ బారిన పడి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదుకుంటుందని వైస్ ఎంపిపి పోలీసు రాజులు అన్నారు. ఇటీవల వడగళ్ళ బారినపడి దెబ్బతిన్న వరి పంటలను క్షేత్రస్థాయిలో తహశీల్దార్ ఉదయశ్రీ, వ్యవసాయ అధికారి మల్లేశం, సర్పంచ్ కిష్టయ్యతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. పంటలు నష్టపోయిన రైతులు భూమి పట్టా పాస్‌బుక్, అధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ ప్రతులను వ్యవసాయ అధికారులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దిలీప్, గ్రామస్తులు, రైతులు ఉన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**కోహెడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** వడగళ్ళవానతో నష్టపోయిన పంటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించి అదుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు ఖ్యకం వెంకటేశం డిమాండ్ చేశారు. గురువారం ఇటీవల కురిసన అకాల వర్షంతో వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, కూరగాయలు, మామిడి తోటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి అదుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం బిజెపి రాష్ట్ర, జిల్లా కమిటీ పిలుపు మేరకు తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అకాల వర్షంతో చేతికందిన పంటలు పూర్తిగా నష్టపోయి రైతులు మరింత అప్పుల్లోకి వెళ్లారని తెలిపారు. అకాల వర్షం మూలంగా పంటలు నష్టపోయిన రైతులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతులను అదుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు చంద్రశేఖర్ రెడ్డి, నర్సయ్య, రమేష్, శ్రీనివాస్, రజినీకాంత్‌రెడ్డి, జగన్‌యాదవ్, సురేందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శేఖర్, లింగయ్య, రాంచంద్రారెడ్డి, సతీష్, వెంకటేశ్వర్లు, రాజిరెడ్డి, రాజుచారి, తిరుపతిరెడ్డి, సాగర్‌గౌడ్, శ్రీకాంత్, సంజీవరెడ్డి, బాపురెడ్డి, రాజు, నర్సయ్య పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందిస్తున్న బిజెపి నాయకులు

# పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

-బిజెపి నాయకులు బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి..

**హుస్నాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

అకాల వర్షానికి కళ్ళాల్లో కడగండ్ల పాలైన అన్నదాతలకు ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా రూ. 10 వేల పరిహారం కాకుండా రూ. 50 వేలు చొప్పున అందించాలని బిజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, బొమ్మ శ్రీరాంచక్రవర్తి తహసీల్ కార్యాలయంలో ఇచ్చిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బిజెపి నాయకులు మాట్లాడుతూ అకాల వర్షానికి తడిసిన పంటలతో నష్టపోయిన రైతాంగానికి మద్దతు ధరకు పాడైన ప్రతీ గింజను సత్వరమే కొనుగోలు చేయాలన్నారు.అలాగే, రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు.గురువారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సతీష్‌కు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ ప్రజలు పంటలు నష్టపోయి ఆందోళన చెందుతుంటే ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఆర్భాటాలతో దావత్‌లు,సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు.ప్రభుత్వ ఆలస్యంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడమే రైతులు నష్టపోయేందుకు కారణమన్నారు. 15 రోజుల ముందే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసుంటే 70శాతం



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, బొమ్మ శ్రీరాంచక్రవర్తి

వరకు రైతులు పంటలను అమ్ముకునే వారన్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తే వేలాది క్వింటాళ్ల ధాన్యం తడిసిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలలో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. రైతుల విషయంలో ఎమ్మెల్యే రాజకీయాలు చేయకుండా కొనుగోలు కేంద్రాలను సందర్శించి మౌలిక వసతులతో పాటు కొనుగోళ్ల వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, జిల్లా కోశాధికారి, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, మ్యాదర బోయిన వేణుయాదవ్, నాయకులు సంపత్‌నాయక్, పోలోజు రవీందర్, లక్ష్మన్, రాంప్రసాద్, రాజేం దర్, వెంకటేష్, శ్రీనివాస్,మల్లేశం,అక్కు శ్రీనివాస్, రైనానాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ మహేష్

## తగాదాలకు వెళ్లి ప్రాణాలు తీసుకోవద్దు : ఎస్ఐ

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** చిన్న చిన్న అస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దని..అలోచించకుండా క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మార్చేస్తాయని హుస్నాబాద్ ఎస్ఐ మహేష్ అన్నారు. సీపీ శ్వేత అదేశాల మేరకు హుస్నాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలోని మహ్మదాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి కనువిప్పు కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏదైనా ఒక పని చేసే ముందు ఒకటికి నాలుగు సార్లు అలోచించి నిర్ణయం తీసుకోవాలని అవేశంలో చేసే పనులతో అనర్థాలు ఎక్కువ ఉంటాయన్నారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే పోలీసుకు సమాచారం అందించాలన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. పోలీసు స్టేషన్‌లో ఎలాంటి పని ఉన్న నేరుగావచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. పోలీసుస్టేషన్ అంటే బయపడాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, ఎంపిటిసి శ్రావణి, ఏఎస్ఐ, ప్రజలు, పోలీసు సిబ్బంది, కళాబృందం సభ్యులు బాలనర్సు, రాజు, రవీందర్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి సిఎం కెసిఆర్

**వర్గల్, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త):** పేదల పక్షపాతి సిఎం కెసిఆర్ అని వర్గల్ మండల జెడ్పిటిసి బాలమల్లుయాదవ్ పేర్కొన్నారు. గురువారం జబ్బాపూర్ గ్రామానికి చెందిన బుర్ర నాగరాజు అకాల వర్షానికి ఇల్లు కూలిపోవడంతో వారి కుటుంబానికి రూ.95వేల చెక్కు పంపిణీ చేసినట్లు తెలిపారు. జెడ్పిటిసి బాలమల్లుయాదవ్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. సిఎం కెసిఆర్ పేదల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్, జబ్బాపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతు కష్టం వర్షార్పణం



శాలీపేటలో దెబ్బతిన్న వరి పంటను పరిశిలిస్తున్న ఏవో లక్ష్మీ ప్రవీణ్

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ఆరుగాలం ఎంతో కష్టపడి పండించిన పంటలు వర్షానికి దెబ్బతిని రైతన్న తివ్రంగా నష్టపోయాడు. గురువారం మండల పరిధి శాలీపేట, మడూర్,గజగట్లపల్లి గ్రామాలలోని దెబ్బతిన్న వరి పంటలను ఏవో లక్ష్మీ ప్రవీణ్ పరిశిలించారు. మండల వ్యాప్తంగా 431 ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందన్నారు. పంట నష్టాన్ని అంచానా వేసి ఉన్నత అధికారులకు నివేదిక అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఏఈవోలు శ్రీనివాస్, మౌనిక,రైతులున్నారు.

## నీటి శుద్ధి యంత్రం ప్రారంభం

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మండల పరిధి టీ మాందాపూర్ గ్రామంలో బాలవికాస వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రాన్ని సర్పంచి బిక్షపతి గౌడ్ గురువారం ప్రారంభించారు. గ్రామస్తులు శుద్ధి నిటిని సేవించాలంటే మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి తెచ్చుకునే వారని, నీటి శుద్ధి యంత్రం ఏర్పాటుకు కృషి చేసిన బాల వికాస అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ప్రసాద్ గౌడ్, ఉప సర్పంచి మహేందర్, బాలవికాస అధికారులు పాల్గొన్నారు.



మాందాపూర్‌లో నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి బిక్షపతి



అప్పాజీపల్లిలో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహిస్తున్న పోలీసుల దృశ్యం

## అప్పాజీపల్లిలో కార్డెన్ సెర్చ్.. 11 వాహనాలు సీజ్

**కొల్చారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మండలంలోని అప్పాజీపల్లిలో గురువారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ విజయ్, ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గ్రామంలోని ఇండ్లను, అనుమానాస్పదంగా ఉన్న వాహనాలను పరిశీలించారు. పత్రాలు లేని 11 వాహనాలను పోలీసులు సీజ్ చేసి పోలీసు ఠాణకు తరలించారు. ఎస్‌పి రోహిణి ప్రియదర్శిని సూచనలు మేరకు అప్పాజీపల్లిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు పోలీసులు పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ సందర్భంగా సిఐ విజయ్ మాట్లాడుతూ పోలీసులకు ప్రజలకు స్నేహ పూరిత వాతావరణం ఉన్నప్పుడే సమాజం ప్రశాంతంగా ఉంటుందని, ఫలితంగా నేరాలు అదుపులో ఉండే అవకాశాలు ఉంటాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలు విధిగా వాహన చోదకులు పాటించాలని, పత్రాలు లేనిదే వాహనాలను రోడ్డుపైకి తీసుకురావద్దని, చిన్నారులకు వాహనాలు నడిపేందుకు ఇవ్వకూడదని సూచించారు. హెల్మెట్ వినియోగించి వాహనాన్ని తోలాలని, ప్రమాదం జరిగితే ప్రాణాలకు ముప్పు ఉండే అవకాశాలు ఉండవని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనాలతో మూలంగానే అధికంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, తమ కోసం ఇంట్లో వారు ఎదురుచూస్తూ ఉంటారన్న విషయాన్ని వాహన చోదకులు గుర్తించుకుని జాగ్రత్తగా వాహనాన్ని తోలాలన్నారు. గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలు తగ్గడం తథ్యమన్నారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పత్రాలు లేని 11 వాహనాలను సీజ్ చేసినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో హవేల్ మిన్పూర్ ఎస్ఐ శేఖర్, పాపన్నపేట ఎస్ విజయ్‌కుమార్, పోలీసు సిబ్బంది దయానంద్‌తో పాటు 30 మంది పోలీసులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని ఎంపీపీ భాగ్యలక్ష్మిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం చిన్నశంకరంపేటలో ఆమె మాట్లాడుతూ 2019లో పంచాయతీ కార్యదర్శులుగా నియమించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించక పోవడం బాధాకరం అని అన్నారు. నేటి నుండి చేపట్టే పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు ఆమె మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా పురస్కారం అందుకున్న బండారి గంగాధర్

**శివ్వంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు, బీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి గంగాధర్‌కు మరో గౌరవం దక్కింది. వివరాలు ఈ విధంగా ఉండే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బండారు గంగాధర్‌ను గౌవరిస్తూ డా,,బిఆర్ అంబేద్కర్ సేవా పురస్కారానికి ఎంపీక చేయడం జరిగింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని శ్రీ త్యాగరాయ గాన సభ వేదికపై రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ చేతులమీదుగా బండారి గంగాదర్ పురస్కారాన్ని అందుకున్నారు. బండారు గంగాధర్ సమాజానికి అందిస్తున్న నేటి సమాజంలో వెల కట్టలేనివని బండ శ్రీనివాస్ మాట్లాడుతూ గంగాధర్‌ను అభినందించారు. సేవ కార్యక్రమాలను ప్రజలు ఎప్పుడు గుర్తించుకుంటారని, గంగాధర్ మంచి సేవా సంకల్పం గల వ్యక్తి అని అబిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో పిల్లుట్ల విద్యాకమిటి చైర్మన్ మధు,శంకర్, నాగరాజు, విష్ణు ఉన్నారు.

## భగీరథునికి ఘన నివాళి

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం అంబాజీపేటలో సాగర సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను గురువారం ఘణంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు.



అంబాజీపేటలో భగీరథ మహర్షికి నివాళులర్పిస్తున్న సాగరసంఘం సభ్యులు

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**కొమురవెల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన మహనుభావుడు డాక్టర్ బి.అర్.అంబేద్కర్ అని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి తపెట్ల స్కైలాబ్ బాబు అన్నారు. మండల పరిధిలోని రామ్‌సాగర్‌లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని గురువారం సర్పంచ్ తాడూరి రవీందర్‌తో కలిసి అవిష్కరించి మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంబేద్కర్ దళితుల కోసం పాటుపడ్డ వ్యక్తి కాదని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డటువంటి గొప్ప మేధావి అన్నారు. అంబేద్కర్ అశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మాజీ ప్రతినిధులు, కెవిపిఎస్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రామగళ్ల పరమేశ్వర్, దాసరి కళావతి, కొమ్ము నర్సింగరావు, లింగంపల్లి కవితా కనకరాజు, డాక్టర్ పరమేశ్వర్‌రెడ్డి, సనాది భాస్కర్, బాలకిషన్,నవీన్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మురళీయాదవ్

**నర్సాపూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మండలంలోని కొండాపూర్ గ్రామంలో శ్రీపెద్దమ్మతల్లి జాతరను గ్రామస్తులు నిర్వహించారు. గురువారం బిజెపి రాష్ట్ర నాయకులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొని పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండాపూర్ గ్రామ ప్రజలతో పాటు ప్రజలందరిని పెద్దమ్మ తల్లి చల్లంగా చూడాలని ఆమెను వేడుకున్నారు. పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, సర్పంచ్ శివకుమార్, నర్సాపూర్ మున్సిఫల కౌన్సిలర్ లు బుచ్చేష్‌యాదవ్, ఎరుకలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణ కోసమే కంటివెలుగు : ఎమ్మెల్సీ

**కొండపాక, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** అ ంధత్వ నివారణ కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. గురువారం కుకునూరుపల్లి మండలంలోని మాత్‌పల్లిలో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి ర్యాగళ్ల సుగుణ, ఈజిఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోల సద్గుణ, సర్పంచ్ బచ్చలి మహిపాల్‌తో కలిసి మాట్లాడారు. రా ష్ట్రంలో కంటికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేసుందన్నారు. ప్రజలు కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటివెలుగులో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కంటిఅద్దాలు పంపిణీచేయడం జరుగుతుందని చెప్పారు. ఆవసరం ఉన్న వారికి కంటి అపరేషన్‌లు ఉచితంగానే చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌బిఎస్ మండల కో అర్డినేటర్ ర్యాగళ్ల దుర్గయ్య, ఎంపిడిఓ రాంరెడ్డి, మంగోల్ సర్పంచ్ కిరణ్ కుమార్, పిటి వెంకటపూర్ సర్పంచ్ స్వామి, ఎపిఎం శ్రీనివాస్, కార్యదర్శి ఆశ్రఫ్, ఉప సర్పంచ్, వైద్య సిబ్బంది డాక్టర్ స్నేహ, ఎఎన్‌ఎంలు లలిత, నాగలక్ష్మి, అశా వర్కర్లు లావణ్య, కవిత, విజయ, వార్డు మెంబర్లు, సిసి యాకుబ్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని సర్పంచ్ పిల్లి మాదవిరాజయ్య, ఎంపిటిసి పూల విజయబాలయ్య అన్నారు.గురువారం కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న ప్రతీఒక్కరు కంటి వెలుగును సద్వినియోగం చేసుకుని ఉచితంగా మందులు అద్దాలుపొందాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎమ్ రమాదేవి, కార్యదర్శి తిరుపతి, ఆశాకార్యకర్తలు, వివోలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**పొట్లపల్లిలో...**

హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ దేవసాని సుశీల ఆధ్వర్యంలో ఎంపిపి లకావత్ మానససుభాష్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రార ంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని కంటి సమస్యలు ఉన్న ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**అక్కన్నపేటలో...**

మండలంలోని కేశవాపూర్ గ్రామంలో గురువారం రోజున కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ బొమ్మగాని రాజేశంతో కలసి జడ్పిటిసి భూక్య మంగశ్రీనివాస్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కంటి సమస్యలు ఉన్న ప్రతీ ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి భీల్‌నాయక్,కార్యదర్శి సుమలతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ఆర్‌డివోగా శిక్షణ పాలనాధికారి ఫైజాన్ అహ్మద్

**హుస్నాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లాలో పాలనాధికారిగా శిక్షణ పొందుతున్న ఫైజాన్అహ్మద్‌ను హుస్నాబాద్ రెవెన్యూడివిజన్ అధికారిగా నియమించడంతో గురువారం ఆయన హుస్నాబాద్‌లో నూతన ఆర్‌డివోగా పదవీబాధ్యతలు చేపట్టారు.ఈ నేపధ్యంలో హుస్నాబాద్ ప్రాంతంలోని గౌరవెల్లి ప్రాజెకు ఆర్అండ్ఆర్ ముంపుబాధితులకు ముగింపు దిశగా పరిష్కారం చూపుతూ సమస్యను పరిష్కరించే అవకాశమున్నట్లు ముంపు బాధితులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అల్ఫోర్స్ పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

-ఏఐపిఎస్‌యూ జిల్లా కో కన్వీనర్ గడిపె సుజిత్

**హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** పట్టణంలోని సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో ఎలాంటి అనుమతి లేకున్నా తమ పాఠశాల ప్లెక్సీలు ఏర్పాటు చేసుకుని విచ్చలవిడిగా ప్రచారాలు చేస్తూ అడ్మిషన్లు తీసుకుంటున్న ఆల్ఫోర్స్ పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐపిఎస్‌యూ జిల్లా కోకన్వీనర్ గడిపె సుజిత్ డిమాండ్ చేశారు.గురువారం రోజున డిగ్రీ కళాశాలను సందర్శించి కళాశాలకు ఏర్పాటు చేసిన పాఠశాల ప్లెక్సీని పరిశీలించి స్థానిక ఎమ్ఈవో దేశిరెడ్డికి ఫోన్‌లో ఫిర్యాదు చేయగా ఆ పాఠశాలకు ఎలాంటి అనుమతులులేవంటున్నారన్నారు.అనుమతులు లేకుండా పాఠశాల బోర్డును కళాశాలలో ఏర్పాటు చేయడమే కాకుండా ప్రచారాలు చేస్తూ అడ్మిషన్లు తీసుకుంటున్న పాఠశాల యాజమాన్యంపై ఉన్నతాధిరులు క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చెరుకు అంజి,రిషిత్, రఘు, నవీన్ పాల్గొన్నారు.

## గాయపడినవారికి పరామర్శ

**కొండపాక, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** రవీంద్రనగర్‌కు చెందిన గుర్రాల పద్మ, ముడోజు తిరుపతి, కోడెల కనకయ్య, చిల్లబోయిన లింగయ్య, కుంచం శ్రీకాంత్ ఉపాధి హామి కూలీలు పనులు చేస్తుండగా మూడు రోజుల క్రితం తెనే టీగాల దాడిలో తీవ్రంగా గాయపడి అసుపత్రిలో చికిత్స పొందారు. విషయం తెలుసుకున్న ఎంపిపి సుగుణ, ఈజిఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొల సద్గుణ, ఆర్‌బిఎస్ మండల కో అర్డినేటర్ ర్యాగళ్ల దుర్గయ్య, ఎంపిటిసి సాయిబాబా, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనె కుమార్ గురువారం పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగరావు, ఉపసర్పంచ్ కొమురయ్య, నాయకులు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొడెల మల్లేశం, కోల రవీందర్, కనకచారి, రాములు, కుంచం రాజు తదితరులు పాల్గొన్నారు.

## సామాగ్రి పంపిణీ

కొండపాక, ఏప్రిల్ 27, ప్రభాతవార్త : ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంపిపి ర్యాగళ్ల సుగుణ అన్నారు. గురువారం బందారంలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ప్రబుత్వం ఉచితంగా అందిస్తున్న సామాగ్రిని సర ్పంచ్ గజ్వేల్ రజితతో కలిసి బాధితులకు అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్ట వేంకటేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిప్యాల చిరంజీవి, ఎఎన్ఎం యాదమ్మ, అశ వర్కర్లు పాల్గొన్నారు.

# రైతులను పట్టించుకోని కెసిఆర్ ప్రభుత్వం

బిజెపి నేత, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్

**నర్సాపూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

రెండురోజులుగా కురిసిన అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను కెసిఆర్ ప్రభుత్వం గాలికి వదిలేశారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు, రైతులు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకులు, నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ అన్నారు. గురువారం నర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండురోజులుగా కురిసిన ఈదురుగాలులుతో రైతులు పండించిన పంటల్లో తీవ్రంగా నష్టం కలిగిందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా నష్ట పరిహారం చెల్లించడం లేదన్నారు. తెలంగాణ ప్రాంతంలోని రైతులను పట్టించుకోకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లోని రైతులకు అన్నివిదాల రైతాంగాన్ని ఆదుకుంటామని చెప్పడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో 9 లక్షల ఎకరాల్లో పంటలు నష్టం కాగా కెసిఆర్ పట్టించుకోవడం లేదన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ రైతులకు ఒరగబెట్టిందేమి లేదని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే రైతులకు పంట నష్ట పరిహారం లబించేదిన్నారు. అంతేగాక కెసిఆర్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తు రైతుల, దళితుల భూములను ప్రాజెక్టల పేరుతో లాక్కుంటున్నారని అన్నారు.



మాట్లాడుతున్న మురళీయాదవ్

రైతుల కోసం వెంటనే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించని ఎడల బిజెపి పార్టీ ఆధ్వర్యం లో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్‌లు ఎరుకలి యాదగిరి, బుచ్చేష్ యాదవ్, నాయకులు రమేవ్‌యాదవ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**ములుగు, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త):** రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన మండలకేంద్రమైన ములుగులో చోటుచేసుకుంది. ములుగు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన బూర్గుల బాలుగౌడ్ అతని భార్య బూర్గుల శారదతో కలిసి బ్రతుకుదెరువు నిమిత్తం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ చిలకనగర్‌లో ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. బెజ్జంకి గ్రామంలో వారి బంధువుల ఇంటికి ఎల్లమ్మ పండుగ కోసం వెళ్ళి గురువారం ఉదయం బాలుగౌడ్ భార్య శారదలు బావ కూతురుతో కలిసి యాక్టివా వాహనంపై తిరిగి హైద్రాబాద్‌కు బయల్దేరగా ములుగు తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకోగానే అదుపుతప్పి కింద పడడంతో వారి వెనకాల నుండి వస్తున్న డిసిఎం వాహనం శారద పైనుండి వెళ్ళడంతో శారద(38) అక్కడికక్కడే మృతిచెందింది. ఆమె భర్త బాలుగౌడ్, కూతురికి స్వల్ప గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ రంగా కృష్ణ తెలిపారు.



అనుమతిని రద్దు చేయాలని వనతి పత్రం అందచేస్తున్న ఎమ్మార్పీయస్ నాయకుల దృశ్యం

## అనుమతులు రద్దు చేయాలని వినతి

**కంది, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మండలంలోని కాశీపూర్ గ్రామంలో సర్వే నంబర్ 114లో లింగాయత్ భవన నిర్మాణానికి అందించిన మంజూరును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పిఎస్) ఆధ్వరనంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు ఎంఆర్పిఎస్ జిల్లా కన్వీనర్ మైసగల్ల బుచ్చేంద్ర మాదిగ, ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు పెద్దగీత మాదిగలు తెలిపారు. కాశీపూర్ గ్రామంలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీలు సర్వే నంబర్ 114లో లింగాయత్ భవన నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నట్లు గుర్తు చేశారు. సదరు భూమిలో 90 శాతం గ్రామస్థులకు ఉపయోగపడే విధంగా కమైనార్టీల భవన్ (అంబేద్కర్ భవన్) నిర్మిస్తే న్యాయం జరుగుతుందన్నారు. లింగాయత్ భవన నిర్మాణం అనుమతులను రద్దు చేసి అంబేద్కర్ భవన్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కలెక్టర్కు అందచేసిన ఫిర్యాదు పత్రంలో వినతి చేసినట్లు వారు పేర్కొన్నారు.

## ఇల్లు దగ్ధమైన అభాగ్యులకు ఆర్థిక సహాయం



ఇంటి వారికి సహాయం అందజేస్తున్న దృశ్యం

**కంగ్టి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మండలంలోని నాగూర్ గ్రామానికి చెందిన విజయ్ సావిత్రి దంపతులు తమ చిన్నారితో నివాసం ఉంటున్న ఇల్లు విద్యుత్ షాట్ సర్క్యూట్తో వారం రోజుల క్రితం కాలిపోయిన విషయం పాఠకులకు విధితమే. ఇల్లు కాలిపోవడంతో కుటుంబ సభ్యులు అవస్థలు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ కేంద్ర ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్ విగ్రాం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్, శంకరంపేట మాజీ ఎంపిపి అధ్యక్షులు విగ్రాం శ్రీనివాస్గౌడ్ గురువారం కుటుంబ సభ్యులకు తమ వంతు చేయుత అందచేశారు. విజయ్ కుటుంబానికి శ్రీనివాస్గౌడ్ పరామర్శించి నెలకు సరిపడా నిత్యావసర సరుకులతో పాటు 10వేల రూపాయలను అందించారు. కార్యక్రమంలో అంజగౌడ్, చంద్రకాంత్గౌడ్, మల్లేష్గౌడ్, గ్రామ సర్పంచ్ రాజ్కుమార్, గ్రామ అధ్యక్షులు కాశీనాథ్, మారుతి, నాగన్న, మల్లేష్, చాకలి గోవింద్ పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై అవగాహన



ఓటరు జాబితాపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ దృశ్యం

**చౌటకూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులోని రెవిన్యూ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ కిష్టయ్య ఓటరు జాబితాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటరు జాబితాలపై గ్రామంలోని జాబితాలో పేర్లను పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, బిఎల్ఓలు, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి, గిర్దవార్ నాగరాజుఉ, వీఆర్ఓలు పాండు, పెంటయ్య, సంగీత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో దూసుకుపోతున్న మేదపల్లి

**-సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్**



మేదపల్లిలో కొనసాగుతున్న సిసి రోడ్డు పనుల దృశ్యం

**ఝరాసంగం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** మండలంలోని మేదపల్లి గ్రామం అభివృద్ధి పనులతో దూసుకుపోతోందని గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ అన్నారు. గురువారం గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ ప్రభాత వార్తతో మాట్లాడుతూ గ్రామంలో ఇంత వరకు 3 వందల మీటర్లకు పైగా ఎస్డిఎఫ్ నిధులతో సిసి రోడ్లు నిర్మించామన్నారు. గ్రామంలో డ్రైనేజి నిర్మాణం పనులు ప్రధాన కూడళ్లలో చేపట్టాల్సి ఉందని, త్వరలోనే పనులను ప్రారంభిస్తామన్నారు. గ్రామంలో దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు, గ్రామాభివృద్దే లక్ష్యంగా వార్డు సభ్యులు, గ్రామస్థులు, అధికారుల సూచన మేరకు పనులు కొనసాగిస్తున్నామని సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ పేర్కొన్నారు.

### రేపు మండల సర్వసభ్య సమావేశం

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

ఈ నెల 29న (రేపు) మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశానికి నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ భాగ్యలక్ష్మిరెడ్డి అధ్యక్షతన నిర్వహించే సభకు ప్రభుత్వ అధి కారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు జరుకావాలని అన్నారు.

### అలెక్సా వాడకంతో పిల్లల కమ్యూనికేషన్ నైపుణాలు వృద్ధి

వేసవి సేలవులటూనే పాఠశాల చదువుల నుంచి ఉపశమనం మరియు మనసారా ఆడుకు నేందుకు అనువైన సమయం. చాలామంది పిల్లలకు వేసవి సేలవులలో అపారమైన సమయం చిన్నారులకు లభిస్తుటుంది. తల్లి దండ్రులు తమ చిన్నారులు ఆంగ్లభాష మాట్లాటం, చక్కటి విలువలను ఆచరించడం సామాజిక పద్ధతులు తెలుసుకోవడం నృత్యం గానం, సంగీత, వాయిద్యాలను వాయించడం మరియు ఆర్ట్ క్రాఫ్ట్స్ ప్రావీణ్యం పొందాలని కోరుకుంటారు. అమెజాన్కోసం మార్చి 2023లో కాంటార్ నిర్వహించిన అధ్యయనం వెల్లడించిన దాని ప్రకారం అధ్యయనంలో పాల్గొన్న 95 శాతం మందికి పైగా తల్లిదండ్రులు ఇంటిలో అలెక్సాను వాడితే అది తమ పిల్లల కమ్యూనికేషన్ నైపుణ్యం మెరుగుపరచడం లో సహాయ పడుతుం దని చెబుతున్నారు.

# పత్తి తూకంలో మోసం చేస్తున్న వ్యాపారులు

**-నష్టాలకు లోనవుతున్న అన్నదాతలు : తెలంగాణ మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీరాజ్**



విలేఖరులతో మాట్లాడుతున్న పృథ్వీరాజ్

**సదాశివపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** అన్నదాతలు ఆరుగాలం కష్టించి పండించిన పత్తిని వ్యాపారులు తూకంలో మోసం చేస్తూ రైతులు నష్టాలకు లోనయ్యేలా దగా చేస్తున్నారని తెలంగాణ మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల పృథ్వీ రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పృథ్వీరాజ్ మాట్లాడుతూ మార్కెట్ ధర కన్నా అధికంగా చెల్లిస్తామని మాయమాటలు చెప్పి రైతుల కాడ కొనుగోలు చేస్తున్న పత్తికి తూకంలో దగా చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. మండలంలోని కోనాపూరం గ్రామానికి చెందిన పి వీరేశం, శంకర, రవిశంకర్, రాజశేఖర్, మగ్బూల్, రమేష్, అంజయ్యలు పెద్దాముల్ గ్రామానికి చెందిన వ్యాపారి షాభోద్దిన్కు 270 క్వింటాళ్ల పత్తిని అమ్ముకున్నారని, అయితే వ్యాపారి సదరు రైతుల నుంచి కొనుగోలు చేసిన పత్తి కేవలం 210 క్వింటాళ్లు మాత్రమే ఉందని పేర్కొంటున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. క్వింటాళ్ల పత్తిని తూకంలో మోసం చేసి రైతులకు అన్యాయం చేస్తున్నాడని దుయ్యబట్టారు. పత్త తూకంలో రైతులు మోసపోకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు యం సంగిశెట్టి, డి జైపాల్, పి మధుసూదన్, సేరి జలీల్, పి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గాయత్రికి వినతిపత్రం అందజేస్తున్న పిడిఎస్యు నాయకులు

## బెల్టుషాపులను వెంటనే మూసివేయాలి

**కల్తీకల్లు వ్యాపారులపై కేసులు నమోదు చేయాలి : సురేష్**

**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** యువత మద్యం మత్తులో పెడదోవపడుతున్నారని, ఈ ప్రభుత్వం యువతనే టార్గెట్ చేసి మద్యం రాబడి కోసం యువతను మత్తులో ముంచుతోందని పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సురేష్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గాయత్రికి ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నీళ్లు మాత్రం దొరుకుతాయో లేదోగానీ ప్రతి గ్రామంలో మందు మాత్రం దొరుకుతుందని వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లోని బెల్టుషాపులను వెంటనే మూసివేయాలని, కల్తీకల్లు వ్యాపారులపై కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శ్రీకాంత్, డివిజన్ నాయకులు సునీల్, సిద్ధార్థ్, వంశీ, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

**నాలుగు వరుసల రహదారి నిర్మాణంతో**

## ఎన్సాన్పల్లికి పట్టణ హంగులు

**ముమ్మరంగా సాగుతున్న రహదారి పనులు**



కోమటిచెరువు నుంచి ఎన్సాన్పల్లి వరకు నిర్మిస్తున్న నాలుగు వరుసల రహదారి

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :**

ఒక నాడు సిద్దిపేట నుంచి ఎన్సాన్పల్లికి పోవాలంటే గతుకులు, గుంతల రోడ్లు, సింగిల్గా ఉన్న రహదారి డబుల్గా మారి దశల వారీగా నేడు మంత్రి హరీష్రావు కృషితో పట్టణానికి సమీపంలో ఉన్న ఎన్సాన్పల్లికి పట్టణ హంగులు రానున్నాయి. సిద్దిపేట కోమటిచెరువు నుంచి ఎన్సాన్పల్లి గురుకుల పాఠశాల వరకు నాలుగు వరుసల రహదారి పనులు చకచక నడుస్తున్నాయి. మంత్రి తన్నీరు హరీష్రావు ప్రత్యేక కృషితో రూ.8 కోట్ల 50 లక్షలతో నాలుగు వరుసుల రహదారి నిర్మాణం పనులు చేపట్టారు. రహదారి మధ్యలో డివైడర్, సెంట్రల్ లైటింగ్, హైటెక్ హంగులతో ఎన్సాన్పల్లి రోడ్డు రూపు రేఖలు మారనున్నాయి. మంత్రి హరీష్రావు ప్రత్యేక కృషితో సిద్దిపేట పట్టణం నలువైపుల నాలుగు వరుసల రహదారులతో ప్రజలకు ప్రయాణం సులభ తరం అవుతుంది. మంత్రి పర్యవేక్షణలో రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రహదారి పనులు త్వరగా జరుగుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి హరీష్రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప ్ర టికే వేములవాడ కమాన్ నుంచి ఎల్లమ్మ దేవాలయం వరకు రూ.3 కోట్ల 50 లక్షలు, రూ. 3 కోట్లతో నర్సాపూర్ చౌరస్తా నుంచి కరీంనగర్ బైపాస్ రోడ్డు వరకు రూ.16 కోట్లతో ముస్తాబాద్ చౌరస్తా నుంచి పుల్లూరు శివారు వరకు రూ.4 కోట్లతో రూరల్ పోలీసు స్టేషన్ నుంచి బూర్గుపల్లి వరకు రహదారి పనులు పూర్తి చేసి డివైడర్స్, సెంట్రల్ లైటింగ్, పచ్చని చెట్లతో అదు ్భతంగా రహదారులు మారిపో యాయి. రూ.40 కోట్లతో ఎల్లమ్మ దేవాలయం నుంచి రామంచ వరకు రూ.66 కోట్లతో ఎల్లమ్మ దేవాలయం నుంచి చిన్నకోడూరు వరకు డివైడర్, సెంట్రల్ లైటింగ్ మధ్యలో పచ్చని చెట్లతో అద్భుతమైన రహదారులుగా మారనున్నాయి.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి



చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న ఎంపీపీ భాగ్యలక్ష్మిరెడ్డి

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

గ్రామాలలో పారిశుద్యం లోపించకుండా గ్రామాధికారులు పాటుపడాలని ఎంపీపీ భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. గురువారం చిన్నశంకరంపేటలో ఐకెపి కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. మురికి కాల్వలను నిత్యం శుభ్రం చేయించాలని, నీటీ వృధాను అరికట్టాలని, మొక్కలను నాటాలన్నారు. నేటికి కొన్ని గ్రామాలలో భహిరంగ మలవిసర్జనకు వెళ్తున్నారని, దాని ద్వారా కలిగే ఆరోగ్య సమస్యలను వివరించి మరుగుదోడ్ల వినియోగంపై ప్రతి గ్రామంలోని గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్, ఎంపీవో గిరిధర్రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గోన్నారు.

## పార్టీ ఐక్యత కోసం పాటు పడాలి

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** నాయకులు పార్టీ ఐక్యత కోసం పాటుపడాలే తప్ప పార్టీలో గోడవలు పెట్టకూడదని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు వెంకట్ గౌడ్ అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మండలంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బాలక్రిష్ణ ఇష్టానుసారంగా వ్యవహరిం చడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పద్మారావు, మోహన్,నాగరాజు, స్వామి నాయక్, అక్బర్, మధుకర్, మహిపాల్, పవన్ కుమార్ తదితరులున్నారు.

## కబ్జా కాదు.. చట్టబద్ధంగా స్థలం నాదే

**-మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్**

**సదాశివపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కబ్జా చేసుకున్నానని వస్తున్న ఆరోపణలో ఎలాంటి నిజం లేదని మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ పేర్కొన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చింత గోపాల్ మాట్లాడుతూ ఇటీవల తాను ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశానని వస్తున్న ఆరోపణలను ఖండించారు. గత 28 సంవత్సరాలుగా చట్టబద్ధంగా రుజువులు ఉన్నాయని, సదరు స్థలంపై పూర్తి హక్కులు తనవే అని ఆదారాలు చూపించారు. ప్రభుత్వం 59 జీవో విడుదల చేసిందని, స్థలాన్ని క్రమబద్ధీకరించు కోవడానికి చేస్తున్న తరుణంతో తనగో గిట్టని వారు రాజకీయ కక్షలతో కుట్రలు పన్నుతూ అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ధర్మ, చట్ట బద్ధంగా తనకు ఉన్న స్థలంపై రాజకీయం చేయడం సరికాదని హితువు పలికారు. న్యాయపోరాటానికి తాను సై అన్నారు.

## ఉచిత వైద్య,రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం

**-ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బిఎన్ రావు**



వైద్యశిబిరానికి హాజరైన వైద్యనిపుణులు

**హుస్నాబాద్,ఏప్రిల్26,ప్రభాతవార్త**

హుస్నాబాద్ పెద్దబడి ప్రభుత్వ బాలికల పాఠశాల 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పాఠశాలలో నిర్వహిస్తున్న వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున పూర్వ విద్యార్థులు ఉచిత రక్తదాన,వైద్య శిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బిఎన్ రావు అన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన శిభిరానికి ముఖ్య అతిధిగా హాజరై ఈ శిభిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రక్తదాన శిభిరంలో దాదాపు 100కు పైగా యువకులు రక్తదానం చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన క్యాన్సర్ రోగులకు పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు జరుపుకోవడంతో పాటు అందులో ఉచిత వైద్య,రక్తదాన శిభిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.అనంతరం వజ్రోత్సవాల నిర్వహణ కమిటి కన్వీనర్ కొండ లక్ష్మన్ మాట్లాడుతూ ఈ వేడుకల్లో పాఠశాల పూర్వ విద్యార్థులు 4వేల మంది పాలొ ్గని సమ్మేళనం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరంలో 25 మంది వైద్యులతో వచ్చిన రోగులకు వైద్యం అందించినట్లు తెలిపారు.ఈ రక్తదాన శిబిరం వైద్యశిబిరంలో హుస్నాబాద్ పెద్దబడిలో చదువుకున్న పూర్వవిద్యార్థులు డాక్టర్ గంగం రాజారెడ్డి (చర్మవ్యాధుల నిపుణులు),డాక్టర్ సముద్రాల శ్రీనివాస్ బొక్కల వైద్యనిపుణులు,డాక్టర్ క్యాస శ్రీనివాస్లు హాజరై తమ వైద్యసేవలను అందించారు. కార్యక్రమంలో పెద్దబడి వైద్యశిబిరం కమిటీ నిర్వాహకులు కొండమీది శ్రీనివాస్ వినీత్, కాశబోయిన రమేష్,అయిత శ్రీధర్లు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** కంటి వెలుగు పథకం పేద ప్రజలకు వరమని పీఏసీఎస్ చైర్మన్లు ములకల కనకరాజు, సదానందంగౌడ్లు అన్నారు. గురువారం మండల పరిధిలోని రామంచలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి వారు మాట్లాడారు. కంటి వెలుగు శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి వెంటనే ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకం దేశానికే అదర్శంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్రావు ప్రజా అరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. కార ్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సర్పంచ్ సంతోషి, ఎంపిటిసి వెంకటలక్ష్మీ, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపివో సోమిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రవీందర్రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

### గ్రంథాలయం తనిఖీ

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవడం వల్ల మానసిక సామర్థ్యం పెరుగుతుందని జిల్లా అదనపు పాలనాధికారి ప్రతిమాసింగ్ తెలిపారు. గురువారం చిన్న శంకరంపేట పట్టణంలో గల గ్రంథాలయాన్ని ఆమె పరిశీలించి సమస్యలపై ఆరా తీశారు. పాఠకులకు కనీస సౌకర్యాలను కల్పించాలని, లైబ్రెరియన్ గణేష్ పాలనాధికారి దృష్టికి తిసుకెళ్లగా నీటీ సౌకర్యం పోటీ పరీక్షల పుస్తకాలు మరుగుదోడ్లు, కూర్చోవడానికి బల్లలను, సకల సౌకర్యాలను కల్పించేలా చర్యలను తీసుకుంటామన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంశీ ఉన్నారు.



గ్రంథాలయాన్ని తనికి చేస్తున్న ప్రతిమాసింగ్



సంతాపం వ్యక్తం చేస్తున్న టీఎన్జీవో నాయకులు

## గుండెపోటుతో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మృతి

**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

టిఎన్జీవో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సుశీల్బాబు గుండెపోటుతో బుధవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్ గెజిటెడ్ ఆఫీసర్స్అసోసియేషన్ ప్రెసిడెంట్, బంగాలి వెంకటయ్య, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్, టీఎన్జీవో రాష్ట్ర నాయకులు మామిళ్ళ రాజేందర్, రాయగంటి ప్రతాప్, జిల్లా అధ్యక్షులు ముజీబ్ హుసేని, ఎక్సైజ్ డిఫార్ట్మెంట్ వెంకటేష్, విక్రమ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. సుశీల్బాబు మరణానికి సంతాపం వ్యక్తం చేసి తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలను ఉమ్మడి మెదక్ జిల్లాకు, సంగారెడ్డి జిల్లా ఉద్యోగులకు చేసిన సేవల్ని మరువలేమని కొనియాడారు. వాళ్ళ కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## డంపింగ్ యార్డులో బయో మైనింగ్ పనులు షురూ



డంపింగ్ యార్డులో బయో మైనింగ్ పనులను ప్రారంభిస్తున్న కమీషనర్ మల్లారెడ్డి

**జహీరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మున్సిపల్ డంపింగ్ యార్డ్లో గురువారం బయో మైనింగ్ పనులకు మున్సిపల్ కమీషనర్ జి మల్లారెడ్డి బటన్ స్టార్ట్ చేసి ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని రామ్నగర్లోని డంపింగ్ యార్డ్లో చెత్తనువేరు చేసే పనులు ప్రారంభించిన సందర్భంగా కమీషనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ డంపింగ్ యార్డులో చెత్త పేరుకుపోకుండా ఉండేందుకు చెత్తలోని అన్ని వస్తువులను వేరు చేసి అవసరమైన వస్తువులు (ప్లాస్టిక్ వేరు చేసి) ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నామన్నారు. రాల్లు, ఇతర వస్తువులను గుంత ప్రదేశాల్లో వేస్తామని వివరించారు. డంపింగ్ యార్డులో బయో మైనింగ్తో కాలుష్యం అదుపులో ఉంటుందని, ఫలితంగా ప్రజలకు సమస్యలు ఎదురుకాకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సంధ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రాజకుమార్, బయో మైనింగ్ కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మను దర్శించుకున్న డిపో మేనేజర్

**మనూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మండలంలోని బోరంగ గ్రామంలో ప్రారంభమైన నల్లపోచమ్మ తల్లి 7 వారాల జాతరకు ఖేడ్ డిపో మేనేజర్ మల్లేశయ్య హాజరయి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా మల్లేశయ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు డిపో మేనేజర్కు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ మర్యాదలో భాగంగా డిపో మేనేజర్ మల్లేశయ్యను ఆలయ ఇఓ మోహన్రెడ్డి ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ మల్లేశయ్య మాట్లాడుతూ ప్రజల వద్దకు ఆర్టీసి కార్యక్రమిన్ని దుదిగొండలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. సర్పంచ్ రాజు, డిపో మార్కెటింగ్ ఇంచార్జి పాండు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో కూలి మృతి

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

విద్యుదాఘాతంతో కూలీ మృతి చెందిన సంఘటన మండల పరిధి ఖాజాపూర్ తండాలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ సుభాష్గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... తండాకు చెందిన ధరావత్ బిల్యా (41), స్థానికంగా ఉన్న ఓ పరిశ్రమలో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. భార్య ధరావత్ బుజ్జి ఇంటి వద్దనే ఉంటూ చిన్నపాటి కిరాణా దుకాణాన్ని నడుపుతూ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటుంది. బుధవారం రాత్రి కిరాణా దుకాణంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ధరావత్ బిల్యా మీటర్ వద్ద మర్మత్తులు చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ చేతులకు తగిలి విద్యుత్ ఘాతానికి లోనయ్యాడు. గమనించిన కుటుంబసభ్యులు రామాయంపేటలోని ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ పరిశీలించిన వైద్యులు అప్పటికే అతను మృతి చెందినట్లు వారు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వివాహిత అదృశ్యం

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

వివాహిత అదృశ్యమైన సంఘటన మండల పరిధి రుద్రారం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ సుభాష్గౌడ్ తెలిపిన కథనం ప్రకారం గ్రామానికి దుర్గమ్మ,గట్టయ్య దంపతుల కూతురు పద్మను ఉప్పులింగాపూర్ గ్రామానికి చెందిన నాగులుతో 2007 సంవత్సరంలో వివాహం జరిపించారు. భార్య భర్తలిద్దరు తరచూ గోడవపడుతూ ఉండేవారని, వారం రోజుల క్రితం భర్తతో గోడవ పడి రుద్రారం గ్రామానికి చేరింది. 23వ తేది ఉదయం భర్త దగ్గరికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లింది. గురువారం నాడు భార్యను పంపించాలని అత్త దుర్గమ్మను సంప్రదించగా 23నాడే ఇంటి నుండి వెళ్లిందని ఆమె తెలిపింది. దుర్గమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న సర్పంచి మీనా

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

మండల పరిధి టీ. మాందాపూర్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు, గజగట్లపల్లిలో సర్పంచి మీనా కొనుగోలు కేంద్రా లను గురువారం ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ శ్రీనివాస్రెడ్డి, నాయకులు రవీందర్,వీఠల్ నాయక్ తదితరులున్నారు.

### కంటి వెలుగు శిబిరం ప్రారంభం

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

మండల పరిధి గవ్వలపల్లిలో గురువారం సర్పంచి మంగాదేవి కంటి వెలుగు శిభిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కంటివెలుగు శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. నాయకులు గంగాధర్రావు, రాంరెడ్డి వైద్యసిబ్బంది ఉన్నారు.